quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 244 | సోమవారం, మే 27 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

### – గుట్కా తయారీ, అమ్మకంపై నిషేధం





**హైదరాబాద్: మే 26 :** తెలంగాణ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం దృష్టి పెట్టి.. వచ్చి రాగానే ఆరోగ్యశ్రీ సేవల విలువను 10 లక్షలకు పెంచిన విషయం తెలిసిందే అలాగే యువతపై ప్రభావం చూపుతున్న డ్రగ్స్, గంజాయిపై ఇప్పటికే ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది. ఈ క్రమంలోనే తాజాగా.. తెలంగాణ రాష్ట్రంలో గుట్కా తయారీ, అమ్మకంను నిషేదిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఫుడ్ సేఫ్టీ కమిషనర్ జారీ చేశారు.ఆ ఉత్తర్వులో.. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006లోని సెక్షన్ 30 లోని సబ్–సెక్షన్ (2)లోని క్లాజ్ కింద అందించబడిన అధికారాలను అమలు చేయడంలో 2,3,4 ఆహార భద్రత, ప్రమాణాలు (అమ్మకాలపై నిషేధం, పరిమితి) రెగ్యులేషన్ 2011 ప్రజారోగ్య దృష్ట్యా, తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్, పొగాకు,నికోటిన్‌లను పొగాకు, పౌచ్‌లు, ప్యాకేజీ కంటెయినర్లు మొదలైన వాటిలో ప్యాక్ చేసిన గుట్కా, పాన్‌మసాలా తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలను నిషేధించిబడింది. ఈ నిషేధం 2024 మే 24, నుండి తెలంగాణ రాష్ట్రం మొత్తం అమలులో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వెయ్యి కోట్ల కుంభకోణం

### – కేటీఆర్ సంచలనం..!!



**హైదరాబాద్: మే 26 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేసారు. పౌర సరఫరాల శాఖలో భారీ స్కాం జరిగిందన్నారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో 700 నుంచి 750 కోట్లు, మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో 300 కోట్లు.. మొత్తంగా వెయ్యి కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. కేటీఆర్ చేసిన ఆరోపణలను తెలంగాణ ప్రభుత్వం ఖండించింది.కీలక ఆరోపణలు మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణలోని ప్రస్తుత ప్రభుత్వం పైన అవినీతి ఆరోపణలు చేసారు. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే ఈ దోపిడీకి తెరలేపి.. జనవరి 25న కమిటీ వేసింది. అదే రోజు మార్గదర్శకాలు జారీ చేసి.. టెండర్లను పిలిచిందని వివరించారు. ప్రత్యేక నిబంధలు పెట్టి కేవలం నాలుగు కంపెనీలకే టెండర్లు వచ్చేటట్టు చేశారు. కేంద్రీయ బండార్, ఎల్జీ ఇండస్ట్రీస్, హిందూస్తాన్ కంపెనీ, నాక్‌హాఫ్ అనే నాలుగు సంస్థలు ఈ టెండర్లను దక్కించుకున్నాయని చెప్పారు.రూల్స్ మినహాయించారు గురుకులాల్లో కాంట్రాక్ట్ దక్కించుకున్న తర్వాత సరిగ్గా పనిచేయలేదని కేంద్రీయ బండార్ అనే సంస్థను 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేంద్రీయ బండార్ సంస్థ కోసం రూల్స్‌ను రిలాక్స్ చేశారని వివరించారు. మిల్లర్లు క్వింటాలుకు 210 చెల్లించి కొనుగోలు చేస్తామని సుముఖత వ్యక్తం చేసినప్పటికీ.. ఆ నాలుగు కంపెనీలకే టెండర్లు కట్టబెట్టారన్నారు. అయితే, క్వింటాలుకు దాదాపు 200 తగ్గించి.. 1885–2007 రూపాయలకు కొనుగోలు చేసేలా ఒప్పందం చేశారని చెప్పుకొచ్చారు. మిల్లర్లతో నేరుగా ఆర్థికపరమైన లావాదేవీలు చేస్తూ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్నారు. గోదాముల్లోని ధాన్యాన్ని తీసుకుపోకుండా రైస్ మిల్లర్లపై బెదిరింపులకు పాల్పడ్డారని చెప్పారు.ఏం జరుగుతోంది టెండర్లు వేసింది 1885–2007 రూపాయలకు గానీ.. క్వింటాలుకు 2230 రూపాయలు చెల్లించాల్సిందే అని రాష్ట్రంలో ఉన్న నాలుగు వేల మంది రైస్ మిల్లర్లను కాంట్రాక్ట్ సంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. దాదాపు 35లక్షల మెట్రిక్ టన్నులకు 200 చొప్పున చూసుకున్నా 700 కోట్ల అదనపు డబ్బు మనీలాండరింగ్ ద్వారా మిల్లర్ల దగ్గర వసూలు చేస్తున్నారని వివరించారు. అసలు సంబంధం లేని ప్రైవేటు సంస్థలు.. ప్రభుత్వం తరఫున డబ్బులు ఎలా వసూలు చేస్తాయని కేటీఆర్ ప్రశ్నించారు. మిల్లర్లకు ఇచ్చిన 90 రోజుల గడువు అయిపోయింది.. ఇప్పటికీ 20 శాతం కూడా లిఫ్ట్ చేయలేదు.. దీని వెనుక ఏం జరుగుతుందని కేటీఆర్ నిలదీసారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం



**హైదరాబాద్ :**ముగిసిన వరంగల్ – ఖమ్మం – నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.. బ్యాలెట్ పద్దతిలో పోలింగ్..పోలింగ్ రోజు ప్రభుత్వ ఉద్యోగ ఓటర్లకు సెలవు ప్రకటించిన ఎన్నికల కమిషన్.. మొత్తం 12 జిల్లాల్లో 600 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు.. 52 మంది అభ్యర్థులు పోటీ.. మొత్తం 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లు.. మహిళా ఓటర్లు 1,74,794 మంది, పురుషులు 2,87,007 మంది, ట్రాన్స్‌జెండర్లు ఐదుగురు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘోర పరాజయం!

### కేకేఆర్‌దే టైటిల్!



ఐపీఎల్ 2024 టైటిల్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ కైవసం చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో చెన్నై వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ముచ్చటగా మూడోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. మెంటార్‌గా గౌతమ్ గంభీర్ రీఎంట్రీ.. కోల్‌కతా నైట్‌రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచేలా చేసింది.మరోసారి పేలవ బ్యాటింగ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ చిత్తయ్యింది. ఈ సీజన్‌లో కేకేఆర్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఆరెంజ్ ఆర్మీకి నిరాశ తప్పలేదు.

హోరాహోరీ పోరు తప్పదనుకున్న ఈ ఫైనల్ మ్యాచ్.. సన్‌రైజర్స్ బ్యాటర్ల పేలవ ప్రదర్శన కారణంగా ఏకపక్షంగా ముగిసింది. ఈ ఓటమి ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు కన్నీళ్లనే మిగిల్చింది.టైటిల్ చేజారినందుకు బాధలేకున్నా.. కీలక ఫైనల్లో ఓడిన తీరే అభిమానులను తీవ్రంగా బాధిస్తోంది. పూర్తి ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ అన్ని విభాగాల్లో తేలిపోయింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.3 ఓవర్లలో 113 పరుగులకు కుప్పకూలింది. ఎయిడెన్ మార్క్‌రమ్(23 బంతుల్లో 3 ఫోర్లతో 20), ప్యాట్ కమిన్స్(19 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు.కేకేఆర్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్(3/19) మూడు వికెట్లు పడగొట్టాడు. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ తలో వికెట్ తీసారు.

ఐపీఎల్ చరిత్రలోనే ఫైనల్లో అత్యల్ప స్కోర్ నమోదు చేసిన జట్టుగా సన్‌రైజర్స్ చెత్త రికార్డ్ నమోదు చేసింది.అనంతరం లక్ష్యచేధనకు దిగిన కేకేఆర్ 10.3 ఓవర్లలో 2 వికెట్లకు 114 పరుగులు చేసి 57 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది. సునీల్ నరైన్(6) విఫలమైనా.. రెహ్మానుల్లా గుర్బాజ్(32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలతో 39), వెంకటేశ్ అయ్యర్(26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలతో 52 నాటౌట్) సత్తా చాటారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ప్యాట్ కమిన్స్, షెహ్‌బాజ్ అహ్మద్ తలో వికెట్ తీసారు. ఈ టోర్నీ ఆసాంతం కేకేఆర్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. టోర్నీ మొత్తంలో మూడు మ్యాచ్‌ల్లోనే ఓటమిపాలైంది.



## జులై నుంచి రైతు భరోసా: తుమ్మల


**తెలంగాణ : మే 26 :**జులై నుంచి రైతు భరోస.వానాకాలం సీజన్ నుంచే పంట సాగు చేసేవారందరికీ 'రైతు భరోసా' అమలు చేయనున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జులైలో ఎకరానికి రూ.7500 చొప్పున పెట్టుబడి సాయం అందుతుందని చెప్పారు. పంద్రాగస్టులోపు రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయడం ఖాయమని పేర్కొన్నారు. వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా బ్యాంకుల నుంచి చిన్న, సన్నకారు రైతులందరికీ రుణసహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఇకపై ఉదయం 9 గంటలకే స్కూళ్లు



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు గతేడాది ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభం కాగా.. 2024–25 విద్యాసంవత్సరం నుంచి ఉదయం 9 గంటలకే ప్రారంభించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను తిరిగి ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా.. ఉన్నత పాఠశాలలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో మాత్రం ఉదయం 8:45 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే నడుపుతారు.

## కేసీఆర్‌ను సన్మానించనున్న సీఎం రేవంత్..!



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణా మాలు తెరపైకి రాబోతున్నాయి. ఈ క్రమంలోనే సీఎం రేవంత్‌కి సంబంధించిన ఒక ఆసక్తికర అంశం తెరపైకి వచ్చింది. ఇం దులో భాగంగా ఆయన కేసీఆ ర్‌ను సన్మానించబోతున్నారని సమాచారం. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపనున్నారు. ఈ సంబరాలకు కేసీఆర్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించి ఆయనను సన్మానించాలని సీఎం రేవంత్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 26. (క్విక్ టుడే ) :** ఈ నెల 27 న జరగనున్న వరంగల్ – ఖమ్మం– నల్గొండ శాసన మండలి ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు జరిగాయని ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ – వరంగల్– ఖమ్మం శాసన మండలి పట్టభద్రుల ఎన్నికలు సోమవారం జరుగుతున్నందున ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునీ వంద శాతం ఓటింగ్ నమోదు చేయాలన్నారు. వివిధ వర్గాలు ప్రభుత్వం తమ అభివృద్ధి కి తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటుంటారు. రైతులు గిట్టుబాటు ధర కావాలని, నిరుద్యోగులు ఉద్యోగాలు రావాలని, యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇలా ఎవరికి వారు ఎన్నో కలలు కంటుంటారు. వారి కలలు సాకారం కావాలంటే మంచి నాయకులు కావాలి. ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటు హక్కు ను వినియోగించుకుని మంచి నాయకులను చట్ట సభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు, రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి లను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి కో ఆర్డినేటర్ గాడిపల్లి మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దూడల సాంబయ్య, జయసింగ్ రాథోడ్, సోమ రాంమూర్తి, సాయిని నరేందర్, చాపర్తి కుమర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఉప ఎన్నికలకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

## నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 26. (క్విక్ టుడే ) :** పట్టాభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల భద్రతా చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. ఏం.యల్.సి ఉప ఏన్నికలకు జిల్లా వ్యాప్తంగా సజావుగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుటకు జిల్లా ఎస్పి



చందన దీప్తి పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ,5 గురు డీఎస్పీలు, 22 మంది సిఐలు, 64 మంది యస్.ఐలతో కలిపి మొత్తం1100 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 97 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో పట్టభద్రుల నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ,సీ–విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు.పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని,ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కావున పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# సీనియర్ నాయకులు యూసఫ్ ను పరామర్శించిన గుత్తా సుఖందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 26. (క్విక్ టుడే ) :** నల్లగొండ జిల్లా,దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు యూసఫ్ గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. కొద్దిరోజుల క్రితమే హాస్పిటల్ నుండి ఆయన డిశ్చార్జ్ అయ్యారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదివారం యూసఫ్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
















# నైటింగేల్ ఆఫ్ తెలంగాణ బెల్లి లలిత

### వై ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా కోటేష్ యాదవ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 26.(క్విక్ టుడే ) :** నైటింగేల్ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ గాన కోకిల, మలిదశ తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన బెల్లి లలిత 25వ వర్ధంతిని యాదవ రాజ్యాధికార పోరాట సమితి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ వై ఆర్ పి ఎస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించి, నివాళు లర్పించారు.ఈ సందర్భంగావై ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చల్ల కోటేష్ యాదవ్, రాష్ట్ర సలహాదారులు బెల్లి నాగరాజు యాదవులు మాట్లాడుతూ బెల్లి లలిత తెలంగాణ కోసం ప్రజల ఆకాంక్షలను గానంగా మలిచి, మలిదశ ఉద్యమానికి ఊపిరి ఊదింది. తన పాటలతో లక్షలాదిమంది జనాల్ని తెలంగాణ ఉద్యమం వైపు మలిపింది, గత ప్రభుత్వం బెల్లి లలిత పోరాటాన్ని విస్మరించిందని అన్నారు. ఈ ప్రభుత్వమైనా బెల్లి లలిత, సాంబశివుడు విగ్రహాలు ఏర్పాటు చేసి వర్ధంతులను అధికారికంగా నిర్వహించా లని కోరారు. నివాళులర్పించిన వారిలో ఎక్కలూరు వెంకట్ రెడ్డి, ఇసురాజు సైదులు యాదవ్, కంపసాటి వెంకన్న యాదవ్, కొవ్వూరి హరిబాబు, మల్లె పోయిన ఈశ్వర్, తొలిసురి శంకర్, వెంకన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### పట్టినగర్‌లో బైక్‌ను ఢీకొట్టిన కారు

**పినపాక, పట్టినగర్, మే 26, క్విక్ టు డే న్యూస్ :** బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టి నగర్ ప్రధాన రహదారి పాల్వంచ కిన్నెరసాని బ్రిడ్జిపై ఆదివారం కారు, బైకు వేగంగా ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలానికి స్థానికులు చేరు కోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో రెండు వైపులా వాహనాలు నిలచిపోయాయి. కారు వేగంగా దూసుకుపోతు ఎదురుగా వస్తున్న బైకును బలంగా ఢీకొనడంతో గోర ప్రమాదం జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సింది.

# తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ఓట్ల అభ్యర్థన




**పినపాక మే 26, క్విక్ టుడే న్యూస్ :** సిపిఐ ,సిపిఎం ,టిడిపి ,టీజేఏసీ బలపరుస్తున్నటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం పట్టభద్రులను సిపిఐ నాయకులు ఓటర్లను కలుస్తూ గెలిపించాలని కోరారు. మణుగూరులో సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి. సరెడ్డీ పుల్లారెడ్డి ,మణుగూరు మండల కార్యదర్శి జంగ%శీ% మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని, పట్టభద్రులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించి, గత ప్రభుత్వంపై అనేక కేసులు నిర్బంధాలు ఎదుర్కొన్నటువంటి వ్యక్తి తీన్మార్ మల్లన్న అని,అలాంటి వ్యక్తిని శాసనమండలిలో పంపించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని, మేధావులు ప్రతి ఒక్కరు ఆలోచించి తమ ఓటు హక్కు మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు వామపక్ష పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దోపిడీ చేస్తున్న మిల్లర్లు

### నేడు ఛలో మంచిర్యాల కలెక్టరేట్ కు సిపిఎం పిలుపు

**చెన్నూర్, మే 26. క్విక్ టుడే న్యూస్:** జిల్లావ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని సిపిఎం పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు మంచిర్యాల జిల్లా భీమరం మండలంలోని పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సిపిఎం నాయకులు సందర్శించడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా అనేక కఠోర వాస్తవాలను సిపిఎం బృందం దృష్టికి రావడం జరిగింది.భీమరం మండలంలో వడ్ల కొనుగోలు మందకొండిగా జరగడంతో రైతులు బిక్కు



బిక్కుమంటూ ఆ కేంద్రాల వద్ద వారాల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితిని చూస్తుంటే పాలకుల,అధికారుల,నిర్లక్ష్యం వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు అనుభవిస్తున్నారు.రైతు కళ్ళల్లో సంతోషాన్ని నింపుతామన్న పాలకుల మాటలు గత ప్రభుత్వ పాలకుల మాటలకు ఏమాత్రం తీసిపోని విధంగా నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి.ఎక్కడికి అక్కడ విపరీతమైన నిలువు దోపిడీ పెరిగిపోయింది. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఉన్న, కొనుగోలు కేంద్రాలను విడిచిపెట్టి చుట్టుపక్కల గ్రామాలల్లో 1700,1800 వందల లెక్కన తక్కువ ధరకు రైతుల దగ్గర వడ్లనుకొంటున్నారు. కానీ కొనుగోలు కేంద్రంలో ఉన్న వడ్ల రాశులను కొనడం లేదు.దీనికి కారణం అడిగితే లారీలు లేవనే కుంటి సాకులు చెప్పడం జరుగుతుంది. నిపై జిల్లాలోని ఎమ్మెల్యే లు,కలెక్టర్ స్పందించాలి.రైతుల గోడను పట్టించుకోని పరిష్కరించాలి. తన బాధను,అవేధనను ఎవరితో చెప్పుకోవాలో.ఇంత విపరీతమైన దోపిడీని తట్టుకొని రైతులు మళ్ళీ పంట వేసే పరిస్థితులు ఉంటాయా అని సిపిఎం గా ప్రశ్నిస్తున్నాం.ఈ రైతులపై జరుగుతున్న నిలువ దోపిడి పై మే 27 సోమవారం రోజున చలో కలెక్టరేట్ కు సిపిఎం పార్టీగా పిలుపునివ్వడం జరుగుతుంది.రైతన్నలు ఛలో కలెక్టరేట్ పెద్ద ఎత్తున కదలిరావాలని సిపిఎం పిలుపు నిస్తుంది.ఈ కార్యక్రమంలో సంకే రవి సీపీఎం జిల్లా కార్యదర్శి, దూలం శ్రీనివాస్,బోడెంకి చందు సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యుల నాయకులు లస్మయ్య,దుర్గం బొంద్యాలు మరియు రైతులు పాల్గొన్నారు.

# పట్ట భద్రుల ఉప ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన







**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 26. (క్విక్ టుడే ) :** వరంగల్ – ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్– ఖమ్మం –నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఆదివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫాన్సెస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ ,రిసెప్షన్ కేంద్రంలో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది తరలింపు ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు నల్గొండ జిల్లాతో పాటు ఎన్నికలు జరిగే 12 జిల్లాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక్షల పోలింగ్ ఉదయము 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు జరుగుతుందని, నియోజకవర్గ పరిధిలో మొత్తం నాలుగు లక్షల 63839 మంది



ఓటర్లు నమోదై ఉన్నారని, వారు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, ముఖ్యంగా ఇతర ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికల కు తేడా ఉందని,ఎం ఎల్ సి ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయాల్సి ఉంటుందని, ఎం ఎల్ సి ఎన్నిక్షలలో ఎలా ఓటు వేయాలో క్షుణ్ణంగా తెలుసుకోవాలని తెలిపారు .ఇందుకు గాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే విషయంపై ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోస్టర్ తో పాటు, ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందని ,ఓటరు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా 1,2,3,4,ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్లో పరిధిలో 144 సెక్షన్ విధించడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అన్ని పార్టీలకు, పోటీలో ఉన్న అభ్యర్థులకు వివరాలన్నింటిని ఇదివరకే తెలియజేయడం జరిగిందని, ఎం ఎల్ సి ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్స్ లు, ఇతర సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అశనపు కలెక్టర్ టి .పూర్ణచంద్ర ,నల్గొండ, మిర్యాలగూడ ,చండూరు, దేవరకొండ ఆర్ డి ఓ లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్ ఇతర అధికారులు, తహసిల్దార్లు తదితరులు ఉన్నరు.

# సిపిఎంది త్యాగాల చరిత్ర - పేదల రాజ్యం కోసమే సిపిఎం పార్టీ పనిచేస్తుంది

### సిపిఎం రాష్ట్ర సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

**పినపాక మే 26, క్విక్ టు డే న్యూస్ :** కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీది త్యాగాల చరిత్ర అని, కష్టాలను ఎదు రెడ్డి పోరాడిన వాడే నిజమైన కమ్యూనిస్టు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మణుగూరు మండలం పగిడేరు పంచాయతీలో కుంజ కృష్ణకుమారి ప్రాంగణం లో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు మండల కార్యదర్శి కొడిశాల రాములు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉపాధ్యాయులుగా వ్యవహరించిన మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ కార్యక్రమం విశిష్టతను బోధించారు. దేశంలో మూడు రాష్ట్రాలలో 9 మంది ముఖ్యమంత్రులు పనిచేశారని పేదల సంక్షేమం కోసం సంక్షేమం కోసం తప్ప ఎవరి మీద ఎలాంటి మచ్చలేదని తెలిపారు. ఈ దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర పోరాట ఫలితాలను ప్రజలకు అందించకుండా ప్రజలను దోపిడీ గురిచేసిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అధికంగా దోపిడి చేసిందన్నారు. భారతదేశంలో త్యాగాల చరిత్ర సిపిఎం సిపిఎం కు ఉందని




అన్నారు. బూర్జువా పార్టీలన్నీ కూడా ప్రజలను దోపిడీ చేయడం కోసమే పని పనిచేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో పాల్గొంటూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నామన్నారు. డబ్బులు పంచకుండా ఈ దేశంలో సిపిఎం నీ ఎదుర్కొనే శక్తి ఏ రాజకీయ పార్టీకి లేదన్నారు. వీర తెలంగాణ విప్లవ పోరాటం మొదలుకొని దేశంలో ప్రజల పక్షాన అనేక త్యాగాల పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఎం కు ఉందని తెలిపారు. డబ్బులు పంచకుండా ఏ పార్టీ కూడా ఎన్నికల్లో పోటీ చేయడం లేదు ప్రజలను మోసం చేస్తూ ఈ దేశ సంపదను రాజకీయ పార్టీలు కొల్ల కొట్టి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాయన్నారు. స్వతంత్ర కాలం నుండి ఈనాటి వరకు దళితులు ఆదివాసులు ఇతర పేదల బతుకులు మారలేదన్నారు. ఖర్చు పెరిగింది, శ్రమ దోపిడీ పెరిగిందన్నారు. ప్రజల పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టుల పార్టీల వెనుకబడ్డాయని విమర్శలు కొంతకాలం మాత్రమే ఉంటాయన్నారు. మబ్బులు కమ్మిన సూర్యుడిలా ఈ దేశంలో కమ్యూనిస్టుల పోరాటాలు నిర్వహించబడతాయన్నారు. మధ్యాహ్నం శిక్షణ తరగతులకు ఉపాధ్యాయులుగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ పార్టీ నిర్మాణం, పని పద్ధతి, మార్క్సిజం అధ్యయనం ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు సత్రపల్లి సాంబశివరావు ఉపతల నరసింహారావు, బొల్లం రాజు ,నందం ఈశ్వరరావు, పిట్టల నాగమణి, పల్లపు నాగేశ్వరరావు, శాఖా కార్యదర్శులు పర్శిక పాపారావు, తాళ్లపల్లి ఉప్పలయ్య ,టేకుల సత్యవతి, గనబోయినశంకర్, కుంజా రాజు, కుంజా యుగంధర్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ మండల అధ్యక్షుడు ముత్యాల బాప గౌడ్

**చెన్నూర్, మే 26. క్విక్ టుడే న్యూస్:** చెన్నూర్ మండలంలోని ఆస్నాద్ గ్రామంలో ఏదయితే నిన్న వడ్ల సెంటర్ కి గోమాస శ్రీనివాస్ గారు వచ్చి ఎలాంటి ఇబ్బందులు లేని సెంటర్ ని మరియు చెన్నూర్ గౌరవ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారి పైన అనుచిత వాక్యలు చేయడం సమంజసం కాదని చెన్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల బాపగౌడ్ చెపుతూ,కాక వెంకటస్వామి గారి కుటుంబం ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజలకు న్యాయం చేస్తుంది అధికారం లేనప్పుడు కుడా వివేక్ వెంకటస్వామీ గారు స్కూల్ విద్యార్థులకు బెంచీలూ,మరియు గ్రామ ప్రజలకు త్రాగు నీరు కొరకు తన స్వంత ట్రస్ట్ తో బోర్ లు వేయించారు అలాంటి మచ్చ లేని మా నాయకున్ని మీ లాంటి వలస లు వచ్చి అనడం సరైనది కాదు అని హెచ్చరిస్తున్న ఇప్పటికయినా మీ స్థాయి ని గుర్తు చేసుకోండి ఎలక్షన్స్ రాగానే మాయమాటలు చెపుతూ రావటం కాదు ప్రజల కోసం మీరేం చేసారో చెప్పండి.చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి కి గౌరవ వివేక్ వెంకటస్వామి గారు అహర్నిశలు కృషి చేసి అభివృద్ధి చేస్తారు అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజా రామోహనరావు,రాజన్న, కొల్లూరి లచ్చన్న, మరియు కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# అన్నింటా ఓడుతున్నా 400 సీట్లు ఎలా సాధ్యం

**బెంగళూరు:** ప్రతి చోట ఓడుతున్న బిజెపి పార్టీకి 400కు పైగా సీట్లు ఎలా వస్తాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. ఇండియా బ్లాక్ కు మెజారిటీ రాబోతోందని ఆయన అన్నారు. తన హోంటౌన్ కలబురగిలో ఆయన ప్రజలతో మాట్లాడుతూ ఇండియా కూటమికి అను కూల పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇది ప్రధాని నరేంద్ర మోడీ, ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని ఆయన అన్నారు. ఎందుకంటే దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందన్నారు. పైగా భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై పెద్ద దాడి జరుగనున్నదని ఆయన హెచ్చరించారు. బిజెపి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేసి పాలిస్తోందన్నారు. అందుకనే ప్రజలు ఇండియా కూటమిని గెలిపించి బిజెపికి షాక్ ఇవ్వబోతున్నారని అన్నారు. అందుకనే ఇండియా కూటమి సానుకూలతలు ఎక్కువ ఉన్నాయన్నారు. బిజెపి తిరిగి అధికారంలోకి రాకుండా ఆపగలిగే సామర్థ్యం ఇండియా కూటమికే ఉందన్నారు. జూన్ 4 వరకు ప్రజలు ఆగాలని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాల ఆధారంగానే తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. తన లెక్క(అంచనా) ప్రకారం బిజెపి ప్రతి రాష్ట్రంలో ఓడుతోందన్నారు. ఈసారి కాంగ్రెస్ సీట్లు పెరుగుతాయని కూడా ఆయన తెలిపారు. ఇండియా బ్లాక్ కు ఎక్కువ సీట్లు రాబోతున్నాయన్న సూచనలు కనిపిస్తున్నాయని ఆయన చెప్పారు.



# ఎమ్మెల్యేకు పదవి కంటే ప్రజాసేవే ముఖ్యం

### చెన్నూరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేగళ్ల నాగ భూషణ్ శర్మ

**చెన్నూర్, మే 26. క్విక్ టుడే న్యూస్ :** శనివారం రోజున పలు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి లోకసభ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మరియు దుర్గం అశోక్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పై చేసిన వ్యాఖ్యలను చెన్నూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేగళ్ల నాగ భూషణ్ శర్మ ఖండించారు. కొమ్ములు వచ్చి చెవులకు బుద్ధి చెప్పినట్లు “పదవుల పై మాత్రమే వివేక్ మోజు” అనే మాట గోమాస శ్రీనివాస్ కే వంద శాతం సరిపోతుందని, 2009లో పెద్దపల్లి లోకసభ అభ్యర్థిగా టీఆర్ఎస్ పార్టీ తరపున ఓడిపోయిన తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఇప్పుడు బీజేపీ గూటికి కేవలం టికెట్ కోసం పదవీ వ్యామోహంతో చేరి ఈ విధమైన వ్యాఖ్య చాలా విడ్డూరంగా ఉందని, మొదట చెన్నూరు శాసనసభ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయాలని ప్రయత్నించి విఫలమైనారని, ఆ తరువాత భారతీయ జనతా పార్టీలో చేరి ఇలా మాట్లాడితే ఎవ్వరూ ఊరుకోరని, గోమాస చరిత్ర ఎవ్వరికీ తెలియనిది కాదని ఆయన వాఖ్యానించారు. 2018లో వివేక్ వెంకటస్వామికి టీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకుంటే ఏ ఇతర పార్టీలలో చేరి పోటీచేయలేదని, ఒకవేళ పదవి పై మోజు గనక ఉంటే ఆయనకు ఉన్న పేరు ప్రతిష్టలతో స్వతంత్ర అభ్యర్థిగా నైనా పోటీలో ఉండేవారే కానీ అలా చేయలేదని, ఆయనకు తోచిన పద్ధతిలో నేడు సమాజసేవ చేస్తున్నారని, నాడు కూడా ఎంతో మంది ఆయనని పోటీ చేయాల్సిందిగా కోరినప్పటికీ ఎమ్మెల్యే వివేక్ మాత్రం పదవికంటే ప్రజాసేవ ముఖ్యమని పేర్కొన్నారని, దయచేసి ఇకముందు మీరు చేసే ఇలాంటి వ్యాఖ్యలు కొంచెం ఆలోచించి చేయాలని, లేని పక్షంలో దాని పరిణామం ఇంకోతీరు ఉంటుందని, రైతులను ఆదుకోవడంలో గడ్డం వివేక్ చేసిన కృషిలో మీరు కనీసం 5శాతం కూడా చేయలేరని, ఒకవేళ చేయాలనే ఆలోచన ఉంటే కేంద్ర ఆహార సంస్థ ద్వారా గిడ్డంగులు పెంచి ధాన్యం నిలువ సామర్థ్యం పెంచేలా చూడాలని భూషణ్ శర్మ కోరారు.

# రేవంత్ రెడ్డి ది... రెండు నాల్కల ధోరణి





**- తక్షణమే బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి**
**- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ను 42 శాతానికి పెంచాలి**
**- వచ్చే నెల 8న మహాధర్నా, 15న సెక్రటేరియట్ ముట్టడి**
**- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్**
**- ప్రభుత్వాలు మారిన బీసీ లకు న్యాయం జరగట్లే : పోచబోయిన శ్రీహరి యాదవ్**
**- సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల నాయకులతో కలిసి మీడియా సమావేశం**

సిద్ధిపేట :

సీఎం రేవంత్ రెడ్డి ది రెండు నాల్కల ధోరణి అని, అసెంబ్లీ ఎన్నికల ముందు ఓ మాట చెబుతూ ఎన్నికల్లయ్యాక మాట మారుస్తున్నారని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో సామాజిక ఉద్యమనేత పోచబోయిన శ్రీహరి యాదవ్ తో పాటు వివిధ బీసీ, కుల సంఘాల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ముందుకు వెళ్తే ఎన్నికలను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లోక సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్, అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్.. మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. కులగణన చెయ్యకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఆగమేఘాల మీద స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించాలన్నారు. కులగణన విధివిధానాల కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైతే జూన్ 8న ఇందిరాపార్కు దగ్గర వేలాది మందితో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని, అప్పుడు కూడా మొండిగా ముందుకు వెళ్ళితే.. జూన్ 15న బీసీ, కుల సంఘాలతో సెక్రటేరియట్ ను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. దశాబ్దాల సామాజిక వర్గాల న్యాయమైన డిమాండ్ సాధన కోసం తెలంగాణ తరహా మరో పోరాటానికి అంతా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వీరశైవ బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ తరతరాలుగా ఏ ప్రభుత్వం వచ్చినా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు.
ఇప్పటికైనా మేలుకోకపోతే భావి తరాలు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే బీసీ జనసభ తలపెట్టిన జూన్ 8న మహాధర్నా, 15న సెక్రటేరియట్ ముట్టడికి బీసీ సంఘాలు, కుల సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కోత్వాలు నరేందర్ నాయి, టీ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, ఉమ్మడి మెదక్ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు పయ్యావుల రాములు యాదవ్, గౌడజన హక్కుల పోరాట సమితి జనరల్ సెక్రటరీ జి సంతోష్ గౌడ్, పద్మశాలి సమాజం శ్రీనివాస్ నేత, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నీలకంఠేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు



**- మూడు రోజుల పాటు ఉత్సవాల నిర్వహణ**
**- చివరి రోజు ఎమ్మెల్యే చేతుల మీదుగా పది, ఇంటర్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం**
**- నీలకంఠ సమాజం అధ్యక్షుడు గుండ్ల యోగేశ్వర్, గౌరవ అధ్యక్షులు కడవేర్గు నర్సింలు**



**సిద్ధిపేట, మే 26**

సిద్ధిపేట నీలకంఠ సమాజం ఆధ్వర్యంలో నేటి నుండి మూడు రోజుల పాటు గౌరీ సహిత నీలకంఠేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్టు నీలకంఠ సమాజం అధ్యక్షుడు గుండ్ల యోగేశ్వర్, గౌరవ అధ్యక్షులు కడవేర్గు నర్సింలు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి రోజు సోమవారం నాడు సుప్రభాత పూజ, గణపతి పూజ, వీరభద్రేశ్వర స్వామి ప్రస్తాయమం, మంగళవారం రథ ప్రతిష్ట మహొత్సవం, బుధవారం ఉదయం గౌరీ సహిత నీలకంఠేశ్వర స్వామి కల్యాణోత్సవం, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ, అనంతరం పది, ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, నగదు బహుమతి అందించబడునని చెప్పారు. అదే రోజు సాయంత్రం పట్టణ పుర వీధుల గుండా స్వామి వారి రథోత్సవం ప్రారంభమవుతుందని, ఈ కళ్యాణోత్సవ వేడుకలకి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్బతిని సురేశ్, కోశాధికారి కాల్వ శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి కడవేర్గు రాజు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి




**- పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి**
**- నాలుగు మండలాల్లో 4,659 ఓటర్లు**
**- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**
**- పోలీస్ ఎస్కార్ట్ తో పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది**



**సిద్ధిపేట, మే 26**
పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ కొరకు జిల్లాలోని కొమురవెల్లి, చేర్యాల, దూలిమిట్ట, మద్దూర్ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రిని తీసుకొని టీజీ ఆర్టీసీ బస్సులో పోలీస్ ఎస్కార్ట్ తో పోలింగ్ సిబ్బంది వెళ్లారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ ను జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ లో ఆరుగురు ప్రిసైండింగ్ అధికారులు, ఆరుగురు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఆరుగురు ఇతర పోలింగ్ అధికారులు, 12 మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొననున్నట్టు తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలో రెండు పోలింగ్ బూత్ లు, కొమురవెల్లి, దూల్ మిట్ట, మద్దూర్ లలో ఒక్కొక్కటి చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నేటి ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతోందన్నారు. ఈ 4 మండలాల్లో మొత్తం 4,659 మంది పట్టభద్ర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ సిబ్బందిని అధికారులు పోలీస్ శాఖ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మీకు కేటాయించిన పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని పోలింగ్ కోసం అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.




# అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**- మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న బాల్య మిత్రులు**
**- గురువులకు సన్మానం**
**- మృతి చెందిన గురువులు, స్నేహితులకు శ్రద్ధాంజలి**



సిద్ధిపేట :



హుస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94లో పదో తరగతి చదివిన విద్యార్థులు స్థానిక శుభం గార్డెన్ లో ఆదివారం ఒకే వేదికపై చేరుకుని సందడి చేశారు. దాదాపు మూడు దశాబ్ధాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు నాటి జ్ఞాపకాలను నెమ రువేసు కున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మాని ంచారు. మృతి చెందిన గురువులు, తోటి స్నేహితులకు శ్రద్ధాంజలి ఘటించారు. గురువులు పంచిన జ్ఞాపకం తోనే తాము ఈ స్థాయికి చేరుకున్నామని గుర్తు చేసుకున్నారు. ఆ పై తమ చిన్ననాటి స్నేహి తులతో కబుర్లు, ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాల్లో మునిగి తేలి పసిపిల్లల్లాగ మురిసిపోయారు. ఈ సందర్భంగా తామంత ఐక్యంగ ఉంటు కష్ట సుఖాల్లో ఒకరికొకరు సహాకారం అందించుకుంటూ సామాజిక సేవలో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు.

# ఘనంగా గ్రామ దేవతల బోనాల పండుగ

**కొండపాక, మే 26**

కొండపాక మండలం బందారం గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు సమర్పించుకున్నారు. మొదటి రోజు గ్రామంలోని రెడ్డి సంఘం తో పాటు వివిధ కుల సంఘాల వారు మహంకాళి అమ్మవారి కి పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. దీనితో గ్రామంలో ఒక్కసారిగా పండగ వాతావరణం ఏర్పడింది .మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివసత్తులతో డప్పు సప్పుల మధ్య పంబాల వారి ఆటపాటల మధ్య గ్రామ వీధుల గుండా బోనాలు ఊరేగింపు చేశారు.బోనాల పండుగ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద పచ్చని పందిళ్లతో బంధువుల కోల ఆలముతో పండుగను ఘనంగానే నిర్వహించారు.అమ్మవార్లకు బోనాలు సమర్పించి మహిళలు వారి యొక్క మొక్కులు చెల్లించుకున్నారు. పంబల వారి భారతి కార్యక్రమాన్ని అమ్మవారి వద్ద ఘనంగానే నిర్వహించి అమ్మ వారిని శాంతింప చేశారు. సోమవారం ముదిరాజ్ కులస్తుల ఇంటి దేవత అయిన పెద్దమ్మ తల్లి ఏడవ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నారు. అనంతరం అమ్మవారికి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు కుల సంఘ సభ్యులు తెలిపారు .అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సాయంత్రం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమం నిర్వహిస్తామని, మంగళవారం ఉదయము బొడ్రాయి కి నీళ్ల పోష కార్యక్రమము సాయంత్రం దుర్గమ్మ తల్లికి బోనాలు సమర్పించుకుంటారు .అనంతరం దుబ్బుల వారితో దుర్గమ్మ కొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు .
ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల పెద్దలు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .





# తెలంగాణ పోలీస్ నం.1.. పదేండ్లలో మత ఘర్షణలు లేని రాష్ట్రంగా రికార్డు

**పదేండ్లు అల్లర్లు, మతఘర్షణలు లేకుండా తెలంగాణ శాంతిభద్రతల నిలయంగా పరిఢవిల్లింది. ఫలితంగా పెట్టుబడుల వరద పారింది. ఏటా పోలీసు వ్యవస్థకు ఆర్థిక తోడ్పాటును అందిస్తూ, అత్యాధునిక సౌకర్యాలు కల్పించటంతో తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచింది.**

**హైదరాబాద్ :** పదేండ్ల తెలంగాణలో పోలీస్ శాఖది చెరగని ముద్ర. శాంతిభద్రతలకు, మతసామరస్యాలకు తెలంగాణ నిలయంగా మారిందంటే కారణం.. మన అంతర్గత రక్షణ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే. ఉమ్మడి పాలనలో అస్తవ్యస్తంగా ఉన్న పోలీస్ వ్యవస్థను కేసీఆర్ సర్కారు గాడిలో పెట్టింది. దేశానికే నంబర్ వన్ పోలీస్‌గా తీర్చిదిద్దింది. ఇదే విషయాన్ని 'ఇండియా జస్టిస్ రిపోర్టు-2022', 'తెలంగాణ సోషియో ఎనకానమిక్స్ సర్వే-2023' కూడా కుండబద్దలు కొట్టాయి.ఇండియా జస్టిస్ రిపోర్టు-2022 సర్వేలో తొలిసారిగా తెలంగాణ పోలీస్‌శాఖ మొదటి ర్యాంకును సొంతం చేసుకొన్నది. 2019లో 11వ స్థానంలో, 2020లో 10వ ర్యాంకులో కొనసాగిన తెలంగాణ.. 2022లో ఒకేసారి 9 ర్యాంకులు ఎగబాకి తొలిస్థానానికి చేరుకొన్నది. తక్కువ ఖాళీలు, ఎక్కువ భర్తీలు, పోలీస్ వ్యవస్థ తలసరి వ్యయంలో పెరుగుదల, సిబ్బంది శిక్షణకు నిధుల ఖర్చు, అత్యాధునిక పోలీస్‌స్టేషన్లు, కేటాయించిన నిధులు, మహిళా పోలీస్‌సిబ్బంది, పోలీసు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్ అమలు, బడ్జెట్ కేటాయింపులు, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే గస్తీ, సీసీ కెమెరాల నిర్వహణ, పోలీస్‌స్టేషన్లలో ఉమెన్ హెల్ప్‌డెస్క్‌లు, పోలీసులకు సమర్థవంతమైన శిక్షణ, పోస్టుల భర్తీల్లో పారదర్శకత వంటి అంశాలు తెలంగాణ పోలీస్ వ్యవస్థను దేశానికి ఆదర్శంగా నిలిపాయి. జైళ్ల నిర్వహణలో సైతం జాతీయస్థాయిలో తెలంగాణ మూడోస్థానంలో నిలిచింది. బాధితులకు సత్వర న్యాయాన్ని అందించటంలో 5వ స్థానంలో ఉన్నది.



**సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా**

ఉమ్మడి పాలనలో తెలంగాణవ్యాప్తంగా లక్ష వరకు మాత్రమే సీసీ కెమెరాలు ఉండేవి. గత పదేండ్లలో తెలంగాణవ్యాప్తంగా 11.10 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 'స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా-2023' ప్రకారం పోలీస్‌శాఖ ఆధీనంలో ఉన్న సీసీ కెమెరాల్లో తెలంగాణది మొదటిస్థానం. దేశంలోనే అత్యధికంగా సీసీ కెమెరాలున్న రాష్ట్రంగా అనతికాలంలోనే తెలంగాణ అవతరించింది. కాగా, ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సీసీ కెమెరాలున్న టాప్-20 నగరాల్లో హైదరాబాద్ 16వ స్థానంలో నిలిచింది.
హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో నమోదవుతున్న కేసుల్లో 90 శాతం కేసులను సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా ఛేదిస్తున్నారంటే నిఘా వ్యవస్థను మన ప్రభుత్వం ఎంత పటిష్టంగా మార్చిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటివి తెలంగాణ తర్వాతే ఉన్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల్లో కల్తీలు, నకిలీలపై కఠినంగా వ్యవహరించి పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపేలా ఆర్డినెన్స్ తెచ్చిన తొలి రాష్ట్రం కూడా తెలంగాణే.

**పదేండ్లలో 59,200 కోట్ల ఖర్చు**

తెలంగాణకు పెట్టుబడులు రావాలంటే పోలీస్ వ్యవస్థను పటిష్టంగా మార్చాలని కేసీఆర్ ప్రభుత్వం భావించింది. సీఎంగా కేసీఆర్ మొదటి సమావేశంలోనే పోలీస్ వ్యవస్థకు రూ.375 కోట్లు మంజూరు చేశారు. ఆ తర్వాత అదే పద్దు కింద మరో రూ.500 కోట్లు ఇప్పించారు. జిల్లాల పునర్విభజన తర్వాత 9 కమిషనరేట్లను ఏర్పాటు చేశారు. పోలీస్ సబ్‌డివిజన్ల సంఖ్యను 139 నుంచి 164కు, సరిళ్ల సంఖ్యను 688 నుంచి 719కు, పోలీస్‌స్టేషన్ల సంఖ్యను 712 నుంచి 815కు ప్రభుత్వం పెంచింది. రాష్ట్రం ఏర్పడేనాటికి పోలీస్‌శాఖకు 5 వేల వాహనాలుంటే, 2023 నాటికి 20 వేలకుపైగా వాహనాలు ఉన్నాయి. పదేండ్లలో పోలీస్ శాఖకు రూ.59,200 కోట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసింది.

**సంస్కరణలకు పెద్దపీట**

మహిళలు, పిల్లల పట్ల నేరాలు అరికట్టేందుకు, మానవ అక్రమ రవాణాను నివారించేందుకు దేశంలోనే తొలిసారిగా 'ఉమెన్ సేఫ్టీ వింగ్'ను కేసీఆర్ సర్కారు ఏర్పాటు చేసింది. దీని ద్వారా అన్ని జిల్లాల్లో షీటీమ్స్‌ను రంగంలోకి దించింది. సైబర్ నేరాల నియంత్రణకు 'తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో' ఏర్పాటు చేసింది. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలను అడ్డుకొనేందుకు 'తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో' ఏర్పాటు చేసింది.

**నిష్పక్షపాతంగా నియామకాలు :** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని 'తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్బీ)' ద్వారా పోలీసు ఉద్యోగాలు అర్హులైనవారికి దక్కుతున్నాయి. తొమ్మిదేండ్లలో 45,800 మంది పోలీసు కొలువులు చేపట్టారు. పోలీస్ ఉద్యోగాల్లో 95 శాతం స్థానికులకే అవకాశాలు కల్పించారు. మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నారు.

**రూ.600 కోట్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్**

దేశంలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ తెలంగాణ సొంతం. బంజారాహిల్స్‌లోని ఈ అద్భుతమైన పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో లక్ష కెమెరాల ఫుటేజీని ఒక నిమిషంలోనే పరిశీలించే ఆధునిక పరికరాలు, పరిజ్ఞానం అందుబాటులో ఉన్నాయి. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ (సీసీటీఎన్‌ను)ను, ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజేఎస్) అనుసంధానించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.
దేశంలోనే ఆటోమేటెడ్ ఫింగర్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఎఫ్ఐఎస్)ను కొనుగోలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణే. పోలీస్‌శాఖ చర్యల ఫలితంగా స్వలాభం కోసం జరిగే హత్యలు 32.94 శాతం తగ్గాయి. మొత్తంగా 19.42 శాతం హత్యలు తగ్గగా, మహిళలపై జరిగే నేరాల్లో 40 శాతం వరకు తగ్గుముఖం పట్టాయి. తెలంగాణ రాష్ట్ర పోలీసులు గత పదేండ్లలో 60కి పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్నారు.

**అధునాతన పోలీస్ భవనాలు**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 90 పోలీస్‌స్టేషన్లలో ఫ్రంట్ ఆఫీసుల నిర్మాణాన్ని కేసీఆర్ ప్రభుత్వం చేపట్టింది. ఆ తర్వాత ప్రతి మండలానికి ఒక పోలీస్‌స్టేషన్ ఉండాలన్న నిర్ణయంతో ఈ కార్పొరేషన్ సుమారు 137 కొత్త పోలీస్ స్టేషన్లకు భవనాల నిర్మాణం చేపట్టింది. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో 17 జిల్లా పోలీస్ అధికారుల కార్యాలయాల (డీపీవో)ను రూ.654.50 కోట్లతో నిర్మాణాలు చేపట్టింది. రూ.38.50 కోట్ల ఖర్చుతో అత్యాధునిక, సాంకేతిక వసతులతో ఒక్కో డీపీవోకు నిర్మిస్తున్నారు. కార్పొరేషన్ చేపట్టిన పోలీస్ భవనాలన్నీ 'స్మార్ట్ బిల్డింగ్స్' వ్యవస్థతో రూపొందించారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం

**హైదరాబాద్ :**ముగిసిన వరంగల్ - ఖమ్మం - నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం..
సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్..
పోలింగ్ రోజు ప్రభుత్వ ఉద్యోగ ఓటర్లకు సెలవు ప్రకటించిన ఎన్నికల కమిషన్.. మొత్తం 12 జిల్లాల్లో 600 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు.. 52 మంది అభ్యర్థులు పోటీ.. మొత్తం 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లు.. మహిళా ఓటర్లు 1,74,794 మంది, పురుషులు 2,87,007 మంది, ట్రాన్స్‌జెండర్లు ఐదుగురు.

## బ్యాలెట్ బాక్స్ లను, బ్యాలెట్ పేపర్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**వరంగల్ :** పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా ఆదివారం వరంగల్ కలెక్టరేట్ లోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించే బ్యాలెట్ బాక్స్ లను, బ్యాలెట్ పేపర్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

## పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా...





**వరంగల్...** పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా వరంగల్ కలెక్టరేట్ లోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల నుండి ఆదివారం బ్యాలెట్ బాక్స్ లు, పేపర్స్, స్వీకరించి పోలింగ్ కేంద్రాలకు తరలనున్న సెక్టోరల్, పోలింగ్ అధికారులు, సిబ్బంది...

# ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల పనివేళలు మారాయి

**హైదరాబాద్:** రాష్ట్రంలో జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల పనివేళలు మారాయి. 2022-23 విద్యాసంవత్సరం వరకు ఆ పాఠశాలలు ఉదయం 9 గంటలకే తెరుచుకునేవి. గత విద్యాసంవత్సరం(2023-24)లో 9.30 గంటలకు ప్రారంభమయ్యేలా మార్చారు. అయితే, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉదయం 8 గంటలకే బస్సులెక్కి వెళ్లిపోతుంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు వెళ్లడం వల్ల సర్కారు బడులపై తల్లిదండ్రులకు చులకన భావం ఏర్పడుతుందని విద్యాశాఖ అధికారులు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు వివరించారు. దీంతో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఉదయం 9 గంటలకే ప్రారంభించాలన్న ప్రతిపాదనకు



ఆయన ఆమోదం తెలిపారు. ఉన్నత పాఠశాలలు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచే పనిచేస్తాయి. వాటి పనివేళలను కూడా ఉదయం 9 గంటలకే మార్చాలని అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఉన్నత పాఠశాలలను ఉదయం 9.30 గంటలకు తెరిస్తే సాయంత్రం 4.45 గంటల వరకు విద్యార్థులు బడిలోనే ఉండాల్సి ఉంటుందని, చలి, వర్షాకాలాల్లో వారు ఇళ్లకు వెళ్లేసరికి ఆలస్యమై, బాలికలకు రక్షణ కరవవుతుందని నిపుణులు చెబుతున్నారు.

**గణితం' బాధ్యత భౌతికశాస్త్రం ఉపాధ్యాయులదే**

ఆరు, ఏడు తరగతుల గణితం సబ్జెక్టును ఇక నుంచి భౌతికశాస్త్రం ఉపాధ్యాయులే బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రెండు తరగతులకు గణితం టీచర్లు బోధిస్తే వారిపై పనిభారం పెరుగుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి....

# జూన్ మొదటి వారంలోనే రైతుబంధు డబ్బులు జమ చేయండి

**- రైతు పరిరక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్**



**శివ్వంపే:**
వర్షాకాలం పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందించే రైతుబంధు డబ్బులు జూన్ మొదటి వారంలోనే రైతులందరి ఖాతాలలో జమ చేయాలనీ రైతు పరిరక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పుకొంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నదాతలకు రోహిణి కార్తె ఆగమనమయిందని,జూన్ నెలలో రైతుబంధు డబ్బులు జమ చేస్తే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి పంటలు సాగుచేసుకుంటారని ఆయన అన్నారు. దేశానికి అన్నం పెట్టె అన్నదాతలకు ప్రభుత్వం అన్నివిధాలా సహాయ, సహకారాలను అందించాలని రైతుల పక్షాన ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# శ్రీ ఆది కైలాష్ - ఓం పర్వతం యాత్ర

**- శ్రీ బొక్క అనంత రెడ్డి - శ్రీ వాల్లినాథ్ శాస్త్రి గారి ఆధ్వర్యంలో యాత్ర**



**నార్సింగి** శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ హంపి పీఠాధిపతి శ్రీ విచారణ్య భారతి స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ ఆది కైలాష్ - ఓం పర్వతం యాత్ర 18-5-2024 నుండి 26-5-2024 వరకు 22.మంది భక్త బృందంతో దిగ్విజయంగా పూర్తి చేసుకొని వచ్చాము.. శ్రీ బొక్క అనంత రెడ్డి - శ్రీ వాల్లినాథ్ శాస్త్రి గారి ఆధ్వర్యంలో యాత్ర.. మద్దెల నాగేష్ గౌడ్, తాళ్ల నర్సింగ్ రావు, టీ. దేవదాస్ గౌడ్, క్యాతం శ్రీశైలం యాదవ్ .గోపాల్ , కే.రామ కృష్ణ, పి. ప్రభాకర్ రెడ్డి, బాపు రెడ్డి, రామలింగం.. ఇతర భక్త బృందం సభ్యులు యాత్ర చేసి వచ్చారు.

# బీఆర్ఎస్ దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలి

**- ఓటమిని జీర్ణించుకోలేకనే అసత్యాలు ప్రచారం చేస్తున్నారు**
**- మేడిపల్లి పీఎస్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు**






**మేడిపల్లి**
పట్టభద్రుల ఎన్నికలలో ఓ ట మి ని జీర్ణించుకోలేకనే బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు తనపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పట్టభద్రుల శాసన మండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం నాడు మేడిపల్లి పీఎస్ లో తనపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీ రామారావు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పీఏ తో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన మనో ధైర్యాన్ని దెబ్బ తీయడం ద్వారా తనను ఎదుర్కొలేరని బీఆర్ఎస్ పార్టీ నేతలకు హెచ్చరిక జారీచేశారు.కేటీ రామారావు నీతి మాలిన చర్యలను మానుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు ,అంజన్న,రంగయ్య,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపస్మారక స్థితి లో చికిత్స పొందుతు గుర్తు తెలియని వ్యక్తి మృతి



**శేరిలింగంపల్లి**
శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ గుర్తు తేలియని వ్యక్తి చీకత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలిస్టేషన్ పరిధిలో జరిగింది 24-05-2024 నాడు సుమారు ముప్పై నుండి ముప్పై ఐదు సంవత్సరాల వయస్సుగల గుర్తు తెలియని వ్యక్తి ఆపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించి స్థానికులు



మియాపూర్ పోలీసులకు సమాచారం అంధిచగా మియాపూర్ పోలీసులు ఆ వ్యక్తి ని గాంధీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి చికిత్స అందుస్తుండగా చికిత్సపోందుతూ మృతి చెందడు అయితే మృతుడు ఎవరనేది తెలియరాలేదని
ఎవరికైనా ఇవ్యక్తి తెలిసినట్లయితే మియాపూర్ పోలీసులకి సమాచారాన్ని తెలియా జేయాల్సిందిగా కోరారు.

# 48 గంటల్లో. 26 అక్రమ రిజిస్ట్రేషన్లు ఖిలావరంగల్ సబ్ రిజిస్టర్ పై వేటు




**కాజీపేట :** ఖిలావరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కేవలం 48 గంటల్లో 26 అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇందుకు కారణమైన ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ రాజేశ్‌ను జిల్లా అధికారులు సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం. ఖిలా వరంగల్ కార్యాలయ సబ్ రిజిస్ట్రార్ కార్తిక్ సెలవుపై వెళ్లడంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వరంగల్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాజేశ్‌కు గత నెల 23న ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 44వ డివిజన్(సింగారం)లో వెలిసిన ఒక అక్రమ లేఅవుట్‌లోని ప్లాట్లకు రాజేశ్ రిజిస్ట్రేషన్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై అధికారులు శుక్రవారం ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. వ్యవసాయ భూమిని ప్లాట్లుగా విభజించినప్పుడు ప్రతి ప్లాటుకు నాలా పర్మిషన్ తీసుకోవాలి.. దీనికిగాను స్థిరాస్తి వ్యాపారులకు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చవుతుంది. వ్యవసాయ భూమి మొత్తానికి నాలా పర్మిషన్ తీసుకుని, వాటిని భాగాలుగా చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ నెల 18న 16 ప్లాట్లు, 20న 10 ప్లాట్లు కలిపి మొత్తం 26 ప్లాట్లకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారు. ఈ వ్యవహారం తమ దృష్టికి రాగానే విచారణ చేపట్టి.. వాటిలో లోపాలున్నాయని తెలియడంతో రాజేశ్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి తెలిపారు.

# పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**ములకలపల్లి మే 26** /భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

నగరికంటి వారి ఓణీల వేడుకకు పాల్గొన్ని చిన్నారిని ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , స్థానిక గ్రామ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిషకేసరి అవార్డు అందుకున్న విజయమారుతి శర్మ



**దమ్మపేట మే 26 :** జ్యోతిష్య శాస్త్రంలో వారి పాండిత్యాన్ని చూసి మళ్లీ జాతీయ అవార్డు వారిని వరించింది డాక్టర్ విజయ మారుతీ శర్మ. వివరాల్లోకి వెళితే మాజీ స్పీకర్ మధు సుధానాచారి మరియు సుప్రీంకోర్ట్ న్యాయవాది మరియు తెలంగాణ ఉద్యమ నేత మధు చేతులమీదగా జ్యోతిష కేసరి జాతీయ అవార్డు అందుకున్నారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనే వారి ఔన్నత్యం ఈవేళ మళ్ళీ రుజువు అయింది.

# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డి.ఎస్.పి



**జూలూరుపాడు మే,: 26:** ఉమ్మడి ఖమ్మం,నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసింది. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల అధికారులు ఓటింగ్ సజావుగా సాగేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్, జూలూరుపాడు పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం సందర్శించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో



**జూలూరుపాడు మే,26:** సాధారణ ఎన్నికలతో పోలిస్తే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు భిన్న ంగా ఉంటాయి. ఈ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు మాత్రమే ఓటర్లు కాగా, వారంతా ఎవరికి పట్టం కడతారో తెలి యని పరిస్థితి నెలకొంది ఇప్పటికే గత అసెంబ్లీ ఎన్నికల్లో వైవిధ్యమైన తీర్పునిచ్చిన ఓటర్ల తీరు కనిపిస్తుండగా పట్టభద్రులను ఒడిసి పట్టుకోవాలని ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు సోమవారం జరగనున్న ఎన్నికలు జరుగనుండగా పట్ట భద్రులు ఎవరికి పట్టడం కడతారో నని అభ్యర్థులలో టెన్షన్ మొదలైంది.

# పుష్పాలంకరణ వేడుకకు మరియు పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**ములకలపల్లి తెలంగాణ చరిత్ర మే 26** / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ ఆధ్వర్యంలో పుష్పాలంకరణ వేడుక మరియు పలువురుని పరామర్శించిన లిఎమ్మెల్యే జారే ఆదినారాయణ ములకలపల్లి ప్రధాన సెంటర్లో హై స్కూల్ బజార్లో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కోరం రాంబాబు ని పరమశిస్తూ ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాధిస్తూ మెరుగైన వైద్యం అందించడానికి తప్పక సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసిన లిఎమ్మెల్యే జరా ఆదినారాయణ

ములకలపల్లి భగత్ సింగ్ నగర్లో అనారోగ్యంతో బాధపడుతున్న నీలం తిరుపతమ్మను ని పరామర్శించి ప్రస్తుత పరిస్థితి గురించి తెలుసుకొని ఇంకా మెరుగైన వైద్యం కోసం తన ద్వారా అందిస్తామని తెలియజేసిన స్థానిక లిశాసనసభ్యులు జారే ఆదినారాయణ

నగరికంటి వారి ఓణీల వేడుకకు పాల్గొన్ని చిన్నారిని ఆశీర్వదించిన లిస్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , స్థానిక గ్రామ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను కాపాడుకుందాం..



**పటాన్ చేరు వార్తలు :** తెల్లాపూర్ పరిధిలోని చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ అన్నారు. ఆదివారం తెల్లాపూర్





అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవ్ లేక్స్, సేవ్ వాటర్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులతో కలిసి మేళ్లచెరువు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం తేనా ఆధ్వర్యంలో చెరువు పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మున్సిపల్ అధికారుల సహకారంతో కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ తేనా ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షదాయకమన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని కోరారు. పరిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ప్రజలు వారి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వర్షం పడినప్పుడు వర్షపు నీరు ఇంటి పరిసరాల్లో నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# విపత్తుల సమయంలో ఆపన్న హస్తాలు ఐరాస శాంతి కపోతాలు

**(29 మే 'అంతర్జాతీయ ఐరాస శాంతి స్థాపకుల దినం' సందర్భంగా)**

ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన ప్రపంచ శాంతి సంరక్షణ దళంలోకి (యూయన్ పీస్ కీపర్స్) 18 – 29 ఏండ్ల వయసున్న యువ స్వచ్ఛంధ సేవా కార్యకర్తలుగా మిలిటరీ, పోలీసు, పౌరులను ఎంపిక చేసి ప్రపంచ పౌర సమాజ రక్షణ, ప్రమాదకర ప్రదేశాల్లో సహాయం, యుద్ధ క్షతగాత్రులను ఆదుకోవడం, ఆకలి చావుల్ని ఆపడం, విపత్తు చేయూత, అశాంతి నెలకొన్న ప్రాంతాల్లో బలగాలను మోహరించడం లాంటి పలు మానవీయ మిషన్లకు నిర్వహిస్తూ ప్రపంచ శాంతి నెలకొల్పే ప్రయత్నాలను ఐరాస శాంతి పరిరక్షణ దళాలు నిర్వహిస్తున్నాయి. అంకితభావం, ధైర్యం, సేవాతత్పరత చూపించే ఐరాస శాంతి స్థాపన దళ సభ్యుల నిస్వార్థ విశ్వహిత విధులను ప్రస్తుతించడం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పించడం, అసమాన ప్రతిభ కనపరిచిన యోధులకు పురస్కారాలు ప్రదానం చేయటానికి ప్రతి ఏటా 29 మే రోజున 'అంతర్జాతీయ ఐరాస శాంతి స్థాపన దళ దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ యూయన్ పీస్ కీపర్స్)' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది.

**ప్రపంచ శాంతి స్థాపనలో విశిష్ట సేవలు:**

ప్రపంచ శాంతి పరిరక్షణ విధుల్లో అవిశ్రాంతంగా పని చేస్తూ నేటి వరకు దాదాపు 4000 మంది అమరత్వం పొందడం జరిగింది. ప్రపంచ మానవాళి ఎదుర్కొన్న కోవిడ్–19 విపత్తు వేళ ఐరాస శాంతి స్థాపక దళం మానవ శ్రేయస్సు కోసం మరింత శ్రమించాల్సి వచ్చిందని మనకు తెలుసు. 29 మే 1948న ఐరాస ఏర్పాటు చేసిన శాంతి పరిర క్షణ దళం తొలిసారి మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో అరబ్–ఇజ్రాయిల్ యుద్ధ కాల్పుల విరమణ విధులు నిర్వహించుటతో ప్రారంభమైన దళ ప్రస్థానం నేటికి 72 యూయన్ శాంతి స్థాపన మిషన్లలో ఒక మిలియన్ యువతీ యువకులు తమ అమూల్య సేవలను అందించి, అనేక మిలియన్ల ప్రపం చ ప్రజలను కాపాడగలిగారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 14 శాంతి పరిరక్షణ ఆపరేషన్లలో 125 దేశాలకు చెందిన 1,00,000 మిలిటరీ, పోలీసు, పౌరులుశాంతి స్థాపన యజ్ఞంలో తమ సేవలను అందిస్తున్నారు.

**శాంతి పరిరక్షకులకు వందనాలు:**

అంతర్జాతీయ ఐరాస శాంతి పరిరక్షణ దళ దినం వేదికగా ఐరాస ప్రధాన కార్యాలయం, న్యూయార్క్ వద్ద శాంతి దళ ప్రేమికుల సేవలను కొనియాడడం, 'డగ్ హమ్మర్స్లేల్డ్', 'మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్' పతకాల ప్రదానం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వీరులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతున్నది. యూయన్ పీస్‌కీపర్లుగా మహిళలను కూడా తీసుకోవాలన్న నిర్ణయం ప్రకారం, పలు దేశాల మహిళలు పోలీస్, పైలెట్, మిలిటరీ పరిశీలకులు లాంటి రంగాల ద్వారా ధీరవనితలుగా సేవలందిస్తున్నారు. ఐరాస శాంతి స్థాపన మిషన్లలో ఇండియా ప్రధాన భూమికను నిర్వహిస్తున్నది. ఇప్పటి వరకు 5,400 మంది దేశ బలగాలు సైప్రస్, కాంగో, లెబనాన్, మిడిల్ ఈస్ట్, సూడాన్, పశ్చిమ సహార, సొమాలియా లాంటి పలు ప్రాంతాల్లో విశిష్ట సేవలను అందించడం జరిగింది.

**శాంతి పరిరక్షణలో మనందరం:**

2002లో జరిగిన ఐరాస సర్వసభ్య సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం 29 మే 2003 నుంచి అంతర్జాతీయ ఐరాస శాంతి స్థాపన దళ దినం పాటించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ ఐరాస శాంతి స్థాపన దళ దినం–2024 నినాదంగా 'ఉజ్వల భవిత తగ్గట్లు : కలిసి మెరుగ్గా నిర్మిద్దాం (ఫిట్ ఫర్ ది ఫ్యూచర్ : బిల్డ్ బెట్టర్ టుగెదర్)' అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. నేడు ప్రపంచ మానవాళి అనుభవిస్తున్న కరోనా విపత్తు సమయాన ఐరాస శాంతి పరిరక్షణ దళం విభాగపు బాధ్యతలు మరింతగా పెరిగాయి. విశ్వశాంతి, ప్రజా భద్రతే ఊపిరిగా విధులలో ప్రాణాలను సహితం లెక్కచేయక శ్రమిస్తున్న శాంతి యువ కపోతాల సేవలను ప్రస్తుతిద్దాం. ప్రపంచ శాంతి సర్వవ్యాప్తం కావాలని ఆశిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# మాచర్లలో నిశ్శబ్ద విప్లవం

## ప్రజలు పిన్నెల్లికి వ్యతిరేకంగా ఓటు అందుకే ఇవిఎంలను ధ్వంసం చేశారు టిడిపి నేత వర్ల రామయ్య వెల్లడి

అమరావతి : మాచర్ల నియోజకవర్గంలో మార్పు మొదలైందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. ప్రజల్లో వస్తోన్న మార్పును చూసి పోలింగ్ జరిగే రోజున ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఈవీఎం పగులగొట్టారని ఆరోపించారు. పిన్నెల్లి అహంకారాన్ని మాచర్ల ప్రజలు నిశ్శబ్ద విప్లవంతో అణిచివేశారని వివరించారు. నియోజకవర్గంలో పిన్నెల్లిని ప్రజలు తిరస్కరించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జనం నాడీ తెలిసినందునే పిన్నెల్లి అరాచకానికి పూనుకున్నారు.

'మాచర్ల నియోజకవర్గం సున్నితమైన ప్రాంతం. ఇక్కడ కేంద్ర బలగాలను మొహరించాలి. ఏం జరిగిందో తెలియదు.. ఇక్కడ రాష్ట్ర పోలీసులు విధుల్లో ఉన్నారు. ఒకవేళ కేంద్ర బలగాలు డ్యూటీ చేస్తే పరిస్థితి మరోలా ఉండేది. ఈవీఎం ధ్వంసం చేసిన పిన్నెల్లిని అక్కడికక్కడే కాల్చి పారేసేవారు. లేదంటే రెక్కలు విరిచి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లే వారు. సున్నిత ప్రాంతం అని తెలిసినప్పటికీ అక్కడ కేంద్ర బలగాలు ఎందుకు విధుల్లో లేరు..? ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యం వల్ల జరిగిందా... లేదంటే పోలీసు అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగిందా..? పిన్నెల్లి ప్రోద్బలంతో నియమించలేదా అని' వర్ల రామయ్య సూటిగా ప్రశ్నించారు.

'మాచర్లలో కేంద్ర బలగాలను ఎన్ని బూత్‌ల వద్ద నియమించారు. ఎక్కడ వారి సేవలు వినియోగించారు. మాచర్ల పోలీసులు సమాధానం చెప్పాలి. పిన్నెల్లి పవిత్రుడని, ఏ నేరం చేయని అమాయకుడని, సీఎం జగన్ రెడ్డికి ఇష్టమైన వాడని ఈవీఎం బద్దలు కొట్టాడని సజ్జల బుకాయిస్తున్నాడు. ఎందుకు మీ మేకపోతు గాంభీర్యం. మాచర్లలో నిశ్శబ్ద విప్లవం వచ్చింది. ఆ విప్లవమే పిన్నెల్లి అరాచకాలను పాతిపెట్టింది. రాష్ట్రంలోని 174 నియోజకవర్గాల్లో నిశ్శబ్ద విప్లవం వచ్చింది. సీఎం జగన్ అరాచక సామ్రాజ్యాన్ని కూల దోయనుంది. పిన్నెల్లి పగలగొట్టిన ఈవీఎం బాక్సులో కింద పడిన ఓట్లర్ స్లిప్పులో ఆ విషయం స్పష్టమైంది. అందులో టీడీపీకి 22 ఓట్లు, 6 ఓట్లు వైసీపీకి పడ్డాయి. అందుకే కావచ్చు పిన్నెల్లి విధ్వంసానికి తెరలేపాడు అని' వర్ల రామయ్య తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# తీన్మార్ మల్లన్న కే పట్ట భద్రులు పట్టం కట్టాలి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లాఅధ్యక్షుడునరుకుడు వెంకటయ్య.

**వర్ధన్నపేట ప్రతినిధి : మే26,**
వర్ధన్నపేట నియోజక వర్గం. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య విలేఖర్లతో మాట్లాడుతూ వరంగల్,ఖమ్మం,నల్లగొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను,గెలిపించాలి యూట్యూబ్ చానల్ వేదికగాప్రజల అభిమానం గెలుచుకున్న వ్యక్తి.గత కేసీఆర్ ప్రభుత్వంచేస్తున్నఅన్యాయాలను,అక్రమాలను ప్రశ్నించినందుకు జైల్లో వేసింది.పెదల కష్టాల కోసం పోరాడే వ్యక్తిత్వం జర్నలిస్టుల కు,కష్టాలు వస్తె వారిని చూసి సమస్య తనదైనట్టుగా స్పందించడం ఆయన నైజాంతీన్మార్ మల్లన్నను గెలిపిస్తే మన ప్రియతమ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారితో తీన్మార్ మల్లన్న ఒక్క వారధిలా పని చేస్తూ సమస్యలు తీర్చే దిశగా ప్రభుత్వానికి చెబుతూ మనకు సేవ చేస్తూ ముందుకు సాగుతారు. తీన్మార్ మల్లన్న కు పట్ట భద్రు లు బ్యాలెట్ పేపర్ లోని 2వ నంబర్ క్రమసంఖ్యలో మొదటి (1) ప్రధాన్యత ఓటు వేసిగెలిపించాలని విద్యావంతులను నరుకుడు వెంకటయ్య కోరడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లె పాక సమ్మయ్య, వర్ధన్నపేట నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి,వర్ధన్నపేట టౌన్ ఎస్సీ సెల్అధ్యక్షుడుచెరుపెల్లి బాబు, నునావత్ నిమ్మా. పాల్గొన్నారు.



# పేదరికంపై యుద్ధానికి చదివే ఆయుధం-కాసుల రవికుమార్

**చెన్నారావుపేట,26 మే**
వరంగల్ జిల్లా, నర్సంపేట పట్టణంలో మరో గ్రంధాలయ ఉద్యమ యాత్రను లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో మరో గ్రంథాలయ ఉద్యమ కర్తలు కాసుల రవికుమార్,మంచికంటి తెలంగాణ వ్యాప్తంగా గ్రంథాలయ ఉద్యమ యాత్రకు శ్రీకారం చుట్టారు. తెలంగాణలోని స్వచ్ఛంద గ్రంథాలయాలను సందర్శిస్తూ, విజ్ఞాన భాండాగారాలను ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో,గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ యాత్రను కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ గ్రంథాలయ ఉద్యమ యాత్రను సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి,ప్రముఖ వైద్యులు జయుడు,జిల్లా నాయకులు తక్కల్లపల్లి రవీందర్ రావు జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో గ్రంథాల ఉద్యమానికి పౌరులందరూ తమ సహకారాన్ని అందించాలని,ఈ గ్రంథాలయ ఉద్యమం రేపటి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.తెలంగాణలోని వరంగల్ జిల్లా నర్సంపేట కేంద్రంగా



ఈ యాత్ర ప్రారంభం కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు.ప్రతి ఇంట్లో ఒక గ్రంథాలయం ఉండాలని,పిల్లలకు పుస్తకపఠనాన్ని ఒక అలవాటుగా మార్చాలని వారు కోరారు.లీడ్ గ్రామీణ గ్రంథాలయాల ద్వారా కాసుల రవికుమార్,శోభారాణి దంపతులు చేస్తున్న కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీజుల సాగర్, ఉపాధ్యాయులు రఘుపతి, లీడ్ గ్రంథాలయం నిర్వాహకురాలు శోభారాణి, సాంబయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన ఆటో యూనియన్ సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన చెన్నారావుపేట ఆటో యూనియన్ మిత్రులు



**చెన్నారావుపేట,26 మే** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో ఇటీవల మరణించిన ఆటో యూనియన్ సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఆటో యూనియన్ మిత్రులు.ఆటో యూనియన్ సభ్యుడు దుడ్డే శోభన్ కుటుంబానికి ఆర్థిక సహాయం 30000 రూపాయలు మరియు మాజీ సభ్యుడు ఎదరాబోయిన వీరమళ్ళు కుటుంబానికి ఆర్థిక సహాయం 10000 రూపాయలు చెన్నారావుపేట ఆటో యూనియన్ సభ్యులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుగ్రపు బిక్షపతి,ఉపాధ్యక్షులు వైనాలా రాజేష్,కార్యదర్శి జంగిలి సదయ్య,క్యాషియర్ కందిక శేఖర్,సలహాదారులు, నాంపల్లి సంపత్,వంగపల్ల రాజు,సభ్యులు,దుండి రంజిత్,గాండ్ల రాజేందర్,జంపాల భాస్కర్, సింగిరెడ్డి అనిల్,సుంకరి రాంప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు.

# తైవాన్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు

## కవ్వింపు చర్యలకు దిగుతున్న చైనా

## తైవాన్ చుట్టూ భారీ సైనిక విన్యాసాలు



**తైవాన్:** తైవాన్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తైవాన్ చుట్టూ చైనా కవ్వింపు చర్యలు చేపట్టింది. భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. దీంతో.. ద్వీప దేశంలో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇటీవలే తైనాన్ కొత్త అధ్యక్షుడిగా లాయ్ చింగ్-తె బాధ్యతలు స్వీకరించారు. ఆ ప్రసంగంలో ఆయన చైనాకు వార్నింగ్ ఇచ్చారు. తమను బెదిరించడం మానుకోవాలని తీవ్రంగా ఖండించారు. లాయ్ చింగ్-తె కామెంట్స్ చైనా అగ్గిమీద గుగ్గిలమై తైవాన్ చుట్టూ కవ్వింపు చర్యలకు దిగింది. అంతేకాదు.. లాయ్ చింగ్-తె కామెంట్స్‌కు కౌంటర్ గానే తైవాన్ ద్వీపానికి సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్నామని కూడా డ్రాగన్ ప్రకటించింది. నిన్న ఉదయం నుంచి తైవాన్ చుట్టూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ.. మిలటరీ విన్యాసాలు మొదలు పెట్టింది. తమను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని చైనా హెచ్చరించింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే చూస్తూ ఊరుకోబోమని తీవ్రంగా స్పష్టం వ్యక్తం చేసింది. తైవాన్ జలసంధితో పాటు.. ఉత్తర, దక్షిణ, తూర్పు భాగాలతో పాటు కిన్ మెన్, మాట్సు, డోంగిన్ ద్వీపాల చుట్టూ చైనా భారీ కసరత్తు చేపట్టనున్నట్లు రెండు రోజుల పాటు ఈ సైనిక విన్యాసాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అంటే శుక్రవారం కూడా మిలటరీ విన్యాసాలు జరగనున్నాయి. జాయింట్ స్వార్డ్ 2024- %ూ% కోడ్ పేరుతో సైనికాదళం, వైమానికా దళం సంయుక్తంగా కసరత్తు చేస్తున్నట్లు చైనా సైనిక ప్రతినిధి లీజీ వివరించారు. అయితే.. తైవాన్ కూడా అప్రమత్తం అయింది. పరిస్థితులు కఠినంగా మారితతో వెంటనే తిరుగుబాటు చేయడానికి అన్ని ఆయుధాలను సిద్ధం చేసుకుంది. చైనా ఇలాంటి విన్యాసాలకు పాల్పడటం తైవాన్ రక్షణ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించింది.

# ఓటింగ్ డేటా విడుదలపై ఈసీకి ఊరట

**న్యూఢిల్లీ:** ప్రతి బూత్‌లో పోలింగ్ ముగిసిన 48 గంటలలోపు పోలైన ఓట్లు/లేదా తిరస్కరించబడిన ఓట్లతో సహా ఓటరు ఓటింగ్ డేటాను విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను లోక్‌సభ ఎన్నికల ముగిసే వరకు సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఐదు దశల్లో ఓటింగ్ పూర్తయ్యాయని, జూన్ 4న రెండు వారాల్లోపు ఫలితాలు రానున్నాయని కోర్టు వెకేషన్ బెంచ్ పేర్కొంది. దీంతో ఎన్నికల సంఘానికి భారీ ఊరట లభించింది. లోక్‌సభ ఎన్నికల వేళ ఓటింగ్‌కు సంబంధించిన తుది సమాచారాన్ని పోలింగ్ కేంద్రాల వారీగా వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయి. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన వెకేషన్ బెంచ్ దీనిపై విచారణ జరిపింది. అయితే.. పిటిషన్‌ను ప్రస్తుతం పరిగణనలోకి తీసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. అలా ప్రచురించేందుకు ఎన్నికల సంఘం భారీ స్థాయిలో మానవ వనరులను సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. లోక్‌సభ ఎన్నికలు పూర్తైన తర్వాత ఈ అంశంపై సాధారణ బెంచ్ విచారణ చేస్తుందని వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. ఇప్పటికే ఐదు దశల పోలింగ్ ముగిసింది. ఆరో విడత శనివారం జరగనుంది. చివరి విడత పోలింగ్ జూన్ 1న జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం జూన్ 4న విడుదలకానున్నాయి.

# పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల..

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో 2024 %-% 25 విద్యా సంవత్సరానికి గాను వివిధ పాలిటెక్నిక్ కాలేజిలలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న పాలీసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం నాడు పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగింది. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందుగా కేంద్రాలలోకి అభ్యర్థులను ప్రవేశం కలిపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 250 కేంద్రాల్లో జరిగే ఈ పరీక్షకు మొత్తం 92,808 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఈ పాలీసెట్‌ను నిర్వహించింది. ఇక నేడు జరిగిన పరిక్షలో మొత్తం 92,808 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా.. 82809 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. మొత్తంగా 89.23% మంది పరికాశాలకు హాజరయ్యారని అధికారులు తెలిపారు. ఇక పాలిసెట్ కౌన్సెలింగ్ సంబంధించి కూడా షెడ్యూల్ విడుదలైంది. ఈ కౌన్సెలింగ్ మొత్తం రెండు విడుతల్లో కౌన్సెలింగ్ జరగనుంది. జూన్ 20న పాలిసెట్ కౌన్సెలింగ్ మొదలు కానుంది. జూన్ 22న తొలి విడత వెబ్ ఆప్షన్లు, అలాగే జూన్ 30న మొదటి విడత సీట్ల కేటాయింపు జరగనుంది. ఇక జులై 7న రెండో విడత కౌన్సెలింగ్ మొదలు కానుంది. జులై 9న రెండో విడత వెబ్ ఆప్షన్లు, అందుకు సంబంధించి జులై 13న రెండో విడత సీట్ల కేటాయింపు జరగనుంది. ఇంటర్నల్ స్లైడింగ్ పక్రియను కన్వీనర్ ద్వారా చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. జులై 21 నుండి ఇంటర్నల్ స్లైడింగ్ కి అవకాశమిచ్చారు. అందుకు సంబంధించి జులై 24న సీట్లను కేటాయిస్తారు. జులై 23న స్పాట్ అడ్మిషన్ సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేస్తారు.

# ముస్లిం రిజర్వేషన్ పై మాట్లాడితే పరువునష్టం దావావేస్తా

**హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దేశ ప్రగతి, ఉద్యోగాల గురించి మాట్లాడటం లేదని.. ముస్లిం రిజర్వేషన్ ఎత్తేస్తామని చెబుతున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గతంలో అమిత్ షా మాట్లాడితేనే కోర్టులో కేసు వేశామని గుర్తుచేశారు. మైనార్టీలకు ఇచ్చిన రిజర్వేషన్ మతం ప్రామాణికంగా ఇవ్వలేదన్నారు. అది పేదరికం ఆధారంగా ఇచ్చిన రిజర్వేషన్ అన్నారు. దేశ ప్రధాని మోడీ హిందు, ముస్లిం అని రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే మాకే సిగ్గుగా అనిపిస్తుందన్నారు. మోడీకి ముస్లిం రిజర్వేషన్ల పై తీసుకున్న జీవో, కోర్టుల ఆదేశాల కాపీలు పంపుతున్నామని తెలిపారు. అనవసరంగా ముస్లిం రిజర్వేషన్ పై మాట్లాడితే మోడీ పై పరువు నష్టం దావా వేస్తానన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ప్రధాని ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. మోడీ కి చదువు రాదా.. రిజర్వేషన్లు ఎలా ఇచ్చారో తెలుసుకుంటే మంచిదని మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు కు వ్యతిరేకంగా మాట్లాడితే ఆయనేం ప్రధాని అన్నారు.ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ముస్లిం రిజర్వేషన్ల ప్రస్తావన బయటకు వచ్చింది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని రాష్ట్రాల్లో ముస్లింలకు కల్పిస్తోన్న 4 శాతం రిజర్వేషన్లను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోన్న విషయం తెలిసిందే. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి విరుద్ధంగా ముస్లింలకు కాంగ్రెస్ కల్పిస్తోన్న 4 శాతం మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రధాని మోడీ, అమిత్ షా, ఇతర బీజేపీ అగ్రనేతలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తోన్న విషయం విదితమే. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ షబ్బీర్ అలీ మాట్లాడారు. ఎన్నికల్లో దేశంలో జరిగిన అభివృద్ధి, ఉద్యోగాలు తదితర విషయాల గురించి మాట్లాడాలని సూచించారు.

# బెంగుళూరు రేవ్ పార్టీపై ముగ్గురు పోలీసులపై వేటు

**హైదరాబాద్:** బెంగుళూరు రేవ్ పార్టీ వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఇప్పటి వరకు దొరికిన నిందితులపై దృష్టి పెట్టారు పోలీసులు. తాజాగా జీఆర్ ఫామ్‌హౌస్‌కి సమీపంలో ఉన్న పోలీస్టుస్టేషన్‌పై ఫోకస్ చేశారు. ఇందులో భాగంగా ముగ్గురు పోలీసులపై వేటు వేశారు ఉన్నతాధికారులు. రేవ్ పార్టీ విషయం తెలిసి కూడా విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించడంపై ఆ శాఖ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలో హెబ్బగోడి స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్ గిరీష్, కానిస్టేబుల్ దేవరాజులపై సస్పెండ్ చేశారు. డ్రగ్స్ తీసుకున్నవారిని విచారించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టెస్టులు నిర్వహించారు. వచ్చిన రిపోర్టు ఆధారంగా వారికి నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. డ్రగ్స్ అమ్మినవారు ఎవరు? తీసుకున్నవారెవరు? అనేది అందులో తేలనుంది. ఈ పార్టీకి మొత్తం 150 మంది హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి సినీ, రాజకీయ నేతలున్నారు. వీరిలో 105 మంది మాత్రమే పట్టుబడ్డారు. మిగతావారు అక్కడి నుంచి ఎస్కేప్ అయ్యారు. 86 మందికి డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. 59 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. ఈ రేవ్ పార్టీకి సన్‌సెట్ టు సన్‌రైజ్ విక్టరీ పేరుతో నిర్వహించారు. పార్టీకి 70 మంది యువకులు, 30 మంది యువతులు హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు ప్రత్యేక విమానంలో వెళ్లినట్టు తేలింది. రేవ్ పార్టీకి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు తెచ్చారు? ఎంత మొత్తంలో వచ్చాయి? వాటిని సప్లై చేసింది ఎవరు? అనేదానిపై దృష్టి పెట్టారు. మరి పట్టుబడిన వారి సమాచారం సేకరించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకునే అవకాశముందని బెంగుళూరు పోలీసులు చెబుతున్నమాట.

# ఎమ్ ఎల్ సి ఎన్నికల విధులు, బందోబస్తు

## – పోలీసు సిబ్బందికి సూచనలు చేసిన జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్

**సూర్యాపేట జిల్లా** ఈనెల 27 వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ తెలిపినారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, కలక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన రిషప్షన్ సెంటర్ నందు పోలీసు సిబ్బందికి బందోబస్తు ప్రణాళిక, విధులు నిర్వహణలో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశా నిర్దేశం చేసి సలహాలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం ప్రాథమిక విధి, మార్గంలో అన్ని స్థితిగతులు పరిశీలించాలి, ఇబ్బందులు వస్తే అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచార ఇవ్వాలి అన్నారు. పోలింగ్ బూత్ ను, మొబైల్ రూట్ వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలివెళ్లవద్దు అన్నారు. ఓటర్లను క్యూ లైనులో ఉంచాలని అన్నారు, పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్ లోకి వెళ్ళవద్దు అని సూచించారు. ఇతరులను పోలింగ్ బూత్ లోకి అనుమతించద్దు. ఓటర్లతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు.

ఎస్పి వెంట అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, డి ఎస్ పి రవి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ పాండరి, సిఐ రాజశేఖర్ ఉన్నారు. ఎం ఎల్ సి ఎన్నికలకు పటిష్ట భద్రత– బందోబస్తు కి 500 మంది పోలీసులు. 144 సెక్షన్ అమలులో ఉన్నది. ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రంవద్ద అనుమతి లేదు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు ఉంటాయి.

**–..... రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాల్లో ఎమ్ ఎల్ సి ఎన్నికల పోలింగ్ జరుగుతుందనీ పోలింగ్ కు సంభందించి 500 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే



ఐపిఎస్ తెలిపినారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. 16 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు. 28 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. సి సి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలి అని ఎస్పి కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలి, క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలి. ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలి. ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు, ప్రచారం చేయవద్దు, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదు అని గ్రహించాలి అన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నది, 5 గురు మించి గుంపులుగా చెరవద్దు, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు ఉంటాయి. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలి అన్నారు.

# వెనిజులా వెళ్లొద్దని పౌరులకు అమెరికా హెచ్చరిక

**వెనిజులా:** పౌర అశాంతి, నియంతృత్వం వైపు పయనం, నిరంతర ఉగ్రవాద బెదిరింపులు, అమెరికన్ వ్యతిరేక భావాల కారణంగా వెనిజులా దేశం వెళ్లొద్దని తన పౌరులకు అమెరికా హెచ్చరించింది. వెనిజులాను సందర్శించినప్పుడు ఏదైనా ఇబ్బంది ఎదురైతే అత్యవసర సేవలు అందించే సామర్థ్యం ప్రభుత్వానికి లేదని తేల్చిచెప్పింది. అక్కడ పరిస్థితులు ప్రమాదకరంగా ఉందని తెలిపింది. బందీలుగా చేసుకునే ప్రమాదం ఉందని.. వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే ప్రోటోకాల్‌ను ఏర్పాటు చేసుకోవాలని సిఫార్సు చేసింది. తగు జాగ్రత్తలైతే తీసుకోవాలని పౌరులకు అమెరికా అత్యున్నత స్థాయి ప్రయాణ సలహాను జారీ చేసింది. వెనిజులా సందర్శనలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే మాత్రం తాము ఏమీ చేయలేమని అమెరికా ఉన్నతాధికారులు తేల్చిచెప్పేశారు. అక్కడ పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని, తప్పనిసరై వెనిజులాను సందర్శించాలనుకునేవారు తమ కుటుంబ సభ్యులు, కావాల్సినవారితో 'ప్రూఫ్ ఆఫ్ లైఫ్' ప్రోటోకాల్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. ఎవరైనా కిడ్నాప్, అపహరణ లేదా నిర్బంధానికి గురైనప్పుడు ఆ వ్యక్తి ఇంకా జీవించి ఉన్నాడా లేదా అని ధ్రువీకరించుకునేందుకు పాటించే ప్రక్రియేనే ఈ ప్రూఫ్ ఆఫ్ లైఫ్ ప్రోటోకాల్ ఉద్దేశం. వెనిజులాలో అమెరికా పౌరులను అక్రమంగా నిర్బంధించే ప్రమాదం ఉందని, అక్కడి భద్రతా దళాలు అమెరికా పౌరులను ఐదేళ్ల వరకు నిర్బంధించాయని విదేశాంగ శాఖ గుర్తుచేసింది. సుందరమైన ద్వీపాలకు వెనిజులా ప్రసిద్ధి. ఒకప్పుడు లక్షలాది అమెరికన్ పర్యాటకులు ఈ

# ఆర్ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో వసూలు

**హైదరాబాద్:** గత ఆరు నెలలుగా తెలంగాణలో రూ. 4 వేల కోట్లు అక్రమంగా వసూలు చేసి, రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. పరకాలలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "సాక్షాత్తూ దేశ ప్రధానమంత్రే ఈ గడ్డ మీదకు వచ్చి ఈ ప్రభుత్వం డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని చెప్పాడంటే ఆలోచించండి. ప్రతీ ఒక్కరూ బీజేపీ తరపున ప్రేమేందర్ రెడ్డికే ఓట్లు వేస్తామంటున్నారు. గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ ఏళ్లుగా టీచర్లకు జీతాలు చెల్లించడం లేదు. గతంలో కేసీఆర్ అన్యాయం చేసినందుకు ఇంటికి పంపించారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా డీఏలు చెల్లించలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా తమ హామీలు నిలబెట్టుకోలేదు. ఈటల రాజేందర్ అన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించిన కొణతంచిన్న వెంకటరెడ్డి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతం చినవెంకట్ రెడ్డి
-మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్.



**నేరేడుచర్ల :సూర్యాపేట జిల్లా** స్థానిక విద్యానగర్ యూత్ ఆధ్వర్యంలో మిత్రుడు కీర్తిశేషులు సంధినేని సురేష్ పేరుతో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంక ట్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ హాజరై క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ నాగయ్య,ఇంజమూరు శ్రీకాంత్ కరీముల్లా, డైరెక్టర్లు తాళ్ల సురేష్ రెడ్డి శంకరాచారి పాల్వాయి కృష్ణమూర్తి కట్టా గణేష్ రెడ్డి చింతమల్ల సైదులు పాండు నాయక్ గూగులోతుసైదా నాయక్ పోన్నం సుఖేందర్ గౌడ్ పొన్నం నగేష్ గజ్జల కోటేశ్వరరావు విద్యానగర్ నిర్వాహకులు చిలకరాజు దుర్గాప్రసాద్ రవి సతీష్ అఖిల్ వేణు సాయిరాంసభ్యులు క్రికెట్ టోర్నమెంట్ పోటీ దారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

**2024 విద్యా సంవత్సరానికి ముందే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయింపులు చేసి అభివృద్ధి పరచాలి:**

**ఏ ఐ వై ఎఫ్ జిల్లా సమితి డిమాండ్**

**నేరేడుచర్ల**

2024–25 విద్యా సంవత్సరానికిగాను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్), సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఆయన నేరేడుచర్లలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలు అనేక సమస్యలతో తాండవిస్తున్నాయని, ప్రధానంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు భయానకంగా ఉన్నాయని, కలుషిత నీటితో విద్యార్థులు అనారోగ్యం బారిన పడే ప్రమాధమున్నదని, బాలికల మరుగుదొడ్లకు సరైన సదుపాయాలు కూడా లేవని అన్నారు. పాఠశాలకు చుట్టూ చెత్తాచెదారాలతో అపరిశుభ్రంగా



ఉన్నాయని,పాఠశాలలో నీటి సమస్య అతి ప్రధాన సమస్యగా ఉందని,తరగతి గదులలో ఉన్న అనేక బెంచ్ లు విరిగి, ఊడిపోయి ఉన్నాయని, తరగతి గదులకు ఎలాంటి భద్రతా లేకుండా పోయాయని ఆయన అన్నారు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తులకు , మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉన్నందున.. వేసవి సెలవులు పూర్తయ్యే లోపుగా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులను పూర్తి చేస్తే 2024 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం ద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులను చేయవచ్చన్నారు. రాష్ట్రంలో 26,092 ప్రభుత్వ బడులు ఉండగా గత ప్రభుత్వం వాటి అభివృద్ధి కోసం మొదటి విడతలో 9153 రూ.3,497.62 కోట్లను, రెండో విడతలో స్కూళ్లకు 9.123 పాఠశాలలకు రూ.2516.45 కోట్లను, మూడో విడతలో 7819 పాఠశాలలకు రూ. 1275.48 కోట్లను కేటాయింపులు చేశారన్నారు. అందులో మొదటి విడతలో భాగంగా 9153 పాఠశాలలకు రూ. 3497 .62 కోట్లను కేటాయించారన్నారు. పనులను ప్రారంభించిన వాటిలో సుమారు 1200 స్కూల్స్ లో పనులు పూర్తికాగా వాటిని గత ఏడాది ప్రారంభించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను గుర్తించి, అంశాల వారీగా ఎంపిక చేసి ఆయా పనులను పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ మల్లె దశ ఉద్యమకారి బెల్లి లలిత యాదవ్ ఆశయాలను కొనసాగిద్దాం

**– జవహర్ నగర్ 19వ డివిజన్ కార్పొరేటర్ మేకల లలిత**



**మేడ్చల్ జిల్లా**

తెలంగాణ మలిదశ ఉద్యమకారి బెల్లి లలిత యాదవ్ 25వ వర్ధంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ మేకల లలిత భువనగిరిలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తెలంగాణా మలిదశ ఉద్యమంలో తనగొంతుతో ప్రతి ఊరు తిరిగి తెలంగాణా ఆవశ్యకతను వివరించి పేదలు పడుతున్న సమస్యలను తన పాటల రూపంతో ప్రభుత్వాన్ని గడగడలాడించిందని ఉద్యమం ఉదృక్తం అవుతున్న సమయంలో ఆమె గాణాలను అప్పటి సమాఖ్య పాలకులు జీర్ణించుకోలేకపోయారని ఆమె పాటలే తెలంగాణ ఉద్యమానికి జీవం పోషయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెల్లి లలిత యాదవ్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలని కోరారు ఈ కార్యక్రమంలో బెల్లి సూర్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న బండ కింది ప్రసాద్

## – ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఓల్డ్ ఏజ్ హోం బాల్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన ఆదర్శ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో మృతి చెందినటువంటి ఈశ్వరయ్య 94 సంవత్సరాలు వృద్ధుడు మృతి చెందడం జరిగింది అయితే మానవత దృఢకల్పంతో బండకింది ప్రసాద్ వారి అంతక్రియలు దగ్గర ఉండి నిర్వహించడం జరిగింది బండ కింది ప్రసాద్, రాహుల్ కి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఓల్డ్ ఏజ్ హెూమ్ బాల్ రెడ్డి

# ప్రశాంత్ కిషోర్‌కి బీజేపీ నిధులు

**బీహార్:** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఇటీవల పలు ఇంటర్వ్యూల్లో మాట్లాడుతూ.. ఈసారి కూడా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీ, ఎన్డీయే కూటమి అధికారాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. అయితే బీజేపీ చెబుతున్న ప్రకారం సొంతగా 370 సీట్లు, ఎన్డీయేకి 400ం సీట్లు మాత్రం వచ్చే అవకాశం లేదని చెప్పారు. 2019 ఫలితాలకు సమానంగా లేకపోతే కాస్త ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. అయితే, ఆయన అంచనాలపై ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర ఇండియా కూటమి పార్టీలు విరుచుకుపడుతున్నాయి. ప్రశాంత్ కిషోర్ బీజేపీ ఏజెంట్ అని విమర్శించడం మొదలుపెట్టాయి. తాజాగా లాలూ పార్టీ ఆర్జేడీ నేత, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ శుక్రవారం మాట్లాడుతూ.. ప్రశాంత్ కిషోర్ బీజేపీ ఏజెంట్ అని, బీజేపీ ఎన్నికల్లో ఓడిపోతుందని తెలిసే ఓ కథనాన్ని సెట్ చేయాడానికి ఆయన వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆరోపించారు. అమిత్ షా కోరిక మేరకే ప్రశాంత్ కిషోర్‌ను జేడీయూ జాతీయ ఉపాధ్యక్షుడిని చేశానని, నితీష్ కుమార్ కూడా చెప్పారని, ఇప్పటి వరకు అమిత్ షా, ప్రశాంత్ కిషోర్ కానీ ఈ వ్యాఖ్యలపై స్పందించలేదని, ఆయన బీజేపీతో ఉన్నారని అన్నారు. ప్రశాంత్ కిషోర్ జీతాలు తీసుకునే జిల్లా అధ్యక్షులను పెట్టుకున్నాడని, ఇది బీజేపీకి కూడా లేదని, అతనికి డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో తెలియదని, అతను ప్రతీ ఏడాది వేర్వేరు వ్యక్తులతో పనిచేస్తుంటారని, అతను మీ డేటాను తీసుకుని వస్తారు, అతను బీజేపీ ఏజెంట్ మాత్రమే కాదని, బీజేపీ మైండ్ అని, వారి సిద్ధాంతాలను అనుసరిస్తారని బీజేపీ వ్యూహంలో భాగంగా అతనికి నిధులు వస్తున్నాయని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఇటీవల బీజేపీ ప్రశాంత్ కిషోర్ని జాతీయ అధికార ప్రతినిధిగా నియమించుకుందనే ఓ ఫేక్ న్యూస్ వైరల్ అయిన తర్వాత తేజస్వీ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఒక్కొక్కటిగా వెలుగులోకి హమాస్ సృష్టించిన ఆగడాలు

**గాజా:** హమాస్ సృష్టించిన ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అక్టోబర్ 7న ఇజ్రాయెలీయులను బందీలుగా తీసుకెళ్లిన ఓ వీడియో ఒకటి బయటకు వచ్చింది. అందులో ఇజ్రాయెల్ మహిళా సైనికుల పట్ల క్రూరత్వం ప్రదర్శించినట్లుగా కనిపిస్తోంది. తాజాగా ఇజ్రాయెల్ సైన్యం గాజాలో ముగ్గురు బందీల మృతదేహాలను స్వాధీనం చేసుకుంది.అక్టోబరు 7న హమాస్ నేతృత్వంలోని మిలిటెంట్ల దాడిలో ఇజ్రాయెలీయులు మరణించారు. వారికి సంబంధించిన మృతదేహాలు స్వాధీనం చేసుకున్నారు. గాజా నుంచి హనాన్ యబ్లోంకా, మిచెల్ నిసెన్‌బామ్, ఓరియన్ హెర్నాండెజ్ రాడౌక్స్‌తో సహా ముగ్గురు బందీల మృతదేహాలను ఇజ్రాయెల్ సైన్యం స్వాధీనం చేసుకుంది. గాజా స్ట్రిప్‌లో స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం శుక్రవారం తెలిపింది. ఇంటెలిజెన్స్ సర్వీసెస్ సంయుక్త ఆపరేషన్‌లో హనన్ యబ్లోంకా, మిచెల్ నిసెన్‌బామ్ మరియు ఓరియన్ హెర్నాండెజ్ రాడౌక్స్ మృతదేహాలను రాత్రిపూట స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. మిలిటరీ అధికార ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి మాట్లాడుతూ గాజాలో ఇంకా మిగిలి ఉన్న బందీలను వెనక్కి తీసుకురావాలని ఇజ్రాయెల్ నిర్ణయించినట్లు తెలిపారు.అక్టోబర్ 7న హమాస్ దాడి చేసి దాదాపు 250 మంది ఇజ్రాయెలీయులు, విదేశీయులను బందీలుగా తీసుకుపోయింది. అనంతరం ఇజ్రాయెల్ పగతో రగిలిపోయింది. హమాస్ లక్ష్యంగా దాడులు చేసింది. వందలాది మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. గత కొన్ని నెలలుగా హమాస్ టార్గెట్‌గా ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేస్తూనే ఉంది. ఇదిలా ఉంటే నవంబర్‌లో 130 మంది బందీలను హమాస్ విడుదల చేసింది. మిగతా వారి సంగతి మాత్రం ఇంకా తెలియలేదు. వారు క్షేమంగా ఉన్నారా? లేదంటే చనిపోయారా? అన్న సంగతి మాత్రం తెలియలేదు. మరోవైపు యుద్ధానికి ముగింపు కోసం చర్చలు నడుస్తున్నా.. సఫలీకృతం కావడం లేదు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com